**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 206 | volume: 1, Issue: 206 | సోమవారం 23 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## నీటి హక్కుల్లో రాజీలేదు



**ములుగు:** గోదావరి నదీ జలాల వినియోగం, వాటిపై తలెత్తిన వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి అన్ని అంశాలపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్రంగా ఒకరోజు చర్చ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని పునరుద్ఘాటించారు. నీటి హక్కుల విషయంలో అనవసర గందరగోళం సృష్టించవద్దని సూచించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఇంజనీర్లతో మాట్లాడి ప్రాజెక్టు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు. నీటి వివాదాల విషయంలో మొదట రెండు రాష్ట్రాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, నదీ పరిపాలన బోర్డులు, ట్రిబ్యునళ్లు, సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నికర, మిగులు, వరద జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయామని, ఇకపై అలాంటి పరిస్థితి రానివ్వబోమని అన్నారు. రాష్ట్రంపై అప్పుల భారం ఉన్నప్పటికీ వచ్చే రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తెలంగాణ ప్రజల ఆస్తి అని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు. గోదావరి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## రామచందర్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం ఈటెల రాజేందర్



- సంఘీభావం తెలపడం నేరమా? అని ప్రశ్న...
- హౌస్ అరెస్టులపై తీవ్ర ఖండన...
- ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపణ..

**హైదరాబాద్:** కామారెడ్డికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావును అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. సొంత పార్టీ ఎమ్మెల్యేకు సంఘీభావం తెలపడానికి వెళ్లడమే నేరమా అని ప్రశ్నించారు. హౌస్ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి చర్యలతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసిన పాలనను ప్రజలు ఎలా తిప్పికొట్టారో గుర్తుచేశారు. అదే విధానాలను ఇప్పుడు ప్రభుత్వం అనుసరిస్తోందని విమర్శించారు. అధికార పార్టీ నేతలు గుండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తోందని అన్నారు. సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం తన చర్యలపై పునరాలోచించాలని ఈటెల రాజేందర్ సూచించారు.

## పట్టణాభివృద్ధికి కట్టుబడి పనిచేయాలి



**ఖమ్మం:** నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆదివారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, పట్టణాల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి సూచించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను సమర్థంగా అమలు చేసి ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఒగ్గు కథ వైభవాన్ని ప్రపంచానికి చాటే "గాడ్స్ ఇన్ ది వాయిస్" టీజర్ ఆవిష్కరణ



**హైదరాబాద్:** తెలంగాణ జాగృతి కార్యాలయంలో డాక్టర్ జి. కుమారస్వామి దర్శకత్వంలో రూపొందుతున్న "గాడ్స్ ఇన్ ది వాయిస్" డాక్యుమెంటరీ కల్చర్ ఫిల్మ్ టీజర్‌ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. తెలంగాణ సాంప్రదాయ కళారూపమైన ఒగ్గు కథను ప్రపంచ వేదికపై ప్రతిష్టాత్మకంగా నిలబెట్టే ప్రయత్నంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ ఆత్మను, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక మూలాలను ప్రతిబింబించేలా ఈ డాక్యుమెంటరీ రూపొందించబడిందని తెలిపారు. ఒగ్గు కథ వంటి పౌరాణిక–జానపద కళారూపం కేవలం వినోదం మాత్రమే కాదని, అది తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. అలాంటి కళారూపాన్ని ఆధునిక మాధ్యమం ద్వారా ప్రపంచానికి చాటే ప్రయత్నం ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు. డాక్టర్ జి. కుమారస్వామి ఈ ప్రాజెక్టును అత్యంత అంకితభావంతో రూపొందిస్తున్నారని, తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు ఇది ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. డాక్యుమెంటరీని అద్భుతంగా తెరకెక్కిస్తున్న దర్శకుడితో పాటు మూవీ టీమ్ మొత్తాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రతినిధులు, కళారంగ ప్రముఖులు, సాంస్కృతిక కార్యకర్తలు పాల్గొన్నారు. "గాడ్స్ ఇన్ ది వాయిస్" డాక్యుమెంటరీ తెలంగాణ జానపద సంపదను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

## కొచ్చిలో సమగ్ర సిబ్బంది నివాస సముదాయం ప్రారంభం




**కొచ్చి:** కేంద్ర పారిశ్రామిక భద్రతా దళ మహానిర్దేశకుడు ప్రవీర్ రంజన్ కొచ్చిలో విమానాశ్రయ భద్రతా విభాగం వద్ద నిర్మించిన సమగ్ర సిబ్బంది నివాస సముదాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళానికి చెందిన ఉన్నతాధికారులు, విమానాశ్రయ నిర్వహణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఐదు దశాంశం ఇరవై ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ సముదాయం సుమారు ఒక లక్ష పది వేల చదరపు అడుగుల నిర్మాణంతో రూపొందించబడింది. సౌరశక్తి వినియోగంతో పాటు విస్తృత వృక్షారోపణ చేపట్టి పర్యావరణ హితంగా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఒకే ప్రదేశంలో ఆరు వందల యాభై ఐదు మంది సిబ్బందికి వసతి కల్పించే విధంగా అన్ని ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతుల బలోపేతం, భద్రతా సిద్ధత పెంపు లక్ష్యంగా ఈ ప్రాజెక్టు నిర్మించబడినట్లు అధికారులు తెలిపారు. మెరుగైన నివాస వసతులతో దళ సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలరని పేర్కొన్నారు. దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళానికి ఈ సమగ్ర నివాస సముదాయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

## జనసేనలో భారీ చేరికలు



**హైదరాబాద్ :** కూకట్పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా జనసేన పార్టీలో చేరారు. తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ చేతుల మీదుగా గుండెల విజయకుమార్, కె. శ్రీను, ఏ. మహేష్, సి. నరేష్, ఎం. శ్రీనివాస్, వై. లక్ష్మి, వై. మల్లేష్, గుండెల పావని, ఆర్. ఆండాలు, బి. బాలమ్మ తదితరులు పార్టీ కండువాలు ధరించి సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా చేరికల నేతలు మాట్లాడుతూ జనసేన అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక రాజకీయాల కోసం జనసేనతో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు మండపాక కావ్య, యువ నాయకుడు యడమ రాజేష్, నగర స్థానిక సంస్థల తాత్కాలిక కమిటీ సభ్యుడు మహేష్, రత్న సాయి తదితరులు పాల్గొన్నారు. జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# కాంగ్రెస్ కార్యకర్తల ఆశయాలను గౌరవించాలి



**-కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మండల యూత్ మొట్టల రాము....**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 22** సిరికొండ మండలం గ్రామానికి చెందిన వైస్ ప్రెసిడెంట్ మండల యూత్ మొట్టల రాము మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి (MPTC)జడ్పీటీసీ (ZPTC) వ్యవస్థల భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలు క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలలో ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రామీణ రాజకీయాల్లో ఎంపిటిసి, జడ్పీటీసీ మరియు సర్పంచ్ పదవులు కార్యకర్తలకు ప్రజలతో మమేకమై సేవ చేసేందుకు దొరికే గొప్ప వేదికలు. ఎంతో మంది యువ నాయకులు ఈ పదవుల ద్వారానే రేపటి తరం నాయకులుగా ఎదగాలని ఆశిస్తున్నారు. ఒకవేళ ఈ వ్యవస్థలను బలహీనపరిస్తే, క్షేత్రస్థాయిలో పార్టీని కాపాడుతున్న కార్యకర్తల ఉత్సాహం దెబ్బతినే ప్రమాదం ఉంది. రాజీవ్ గాంధీ గారు ఆశించిన అధికార వికేంద్రీకరణను కొనసాగిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలను యథావిధిగా నిర్వహించి, కార్యకర్తలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పించాలి. కార్యకర్తల ఆశయాలను గౌరవించినప్పుడే మన కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు పార్టీ అధిష్టానం కార్యకర్తల పక్షాన నిలిచి సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను.

# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్



**జహీరాబాద్, ఫిబ్రవరి 22 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం చైర్మన్ మొహమ్మద్ యూనుస్, వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీష సురేందర్ రెడ్డి లు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నెల 11 న జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో మొహమ్మద్ యూనుస్ 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అదే విధంగా కొత్తకాపు శిరీష 16 వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం జరిగిన మున్సిపల్చరమం, వైస్ చైర్మన్ ఎన్నికల్లో యూనుస్ చైర్మన్ గా, శిరీష వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆహ్వానం మేరకు 15, 16 పక్కపక్కనే ఉన్న వార్డుల కు అందుబాటులో ఉన్న డాక్టర్ అంబేద్కర్ సామూహిక భవనాన్ని చైర్ పర్సన్ లు సందర్శించి బాబా సాహెబ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ భారత దేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనలో జహీరాబాద్ పట్టణ ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ సభ్యులు టీ సుభాష్, వైస్ చైర్మన్ ప్రతినిధి కొత్తకాపు సురేందర్ రెడ్డి, నాయకులు పైడిగుమ్మల్ సిద్ధూ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శుభమస్తు కలెక్షన్స్ లేడీస్ ఎంపోర్యాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్



**(మన వార్తా ప్రతినిధి) ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి: 22** శుభమస్తు కలెక్షన్స్ షాపింగ్ మాల్ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, మరియు ఉప సర్పంచ్ పొన్నాల మణెమ్మ శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు పొన్నాల వెంకట్ రెడ్డి,మరియు గ్రామ వార్డు సభ్యులు, గాంతుల సత్తయ్య యాదవ్, గొర్రె మల్లేశం యాదవ్, కొండ పర్శ గౌడ్,ఆకుల రామచంద్రం, అందేసురేష్, దాసరిసత్తయ్య, అందే దేవరాజు, మరియు మాజీ వార్డు సభ్యులు పాటి దేవయ్య, మంగళ దేవయ్య, అందే బాలయ్య, మరియు షాపింగ్ మాల్ వ్యవస్థాపకులు మాడుగుల నర్సింలు యాదవ్, వీరి సతీమణి శోభ యాదవ్ , ప్రజ్వోష్ణ , సందీప్,సాదేశ్ యాదవ్ కొమ్ము రమేష్, వీరితో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులకు మరియు కార్యకర్తలకు శుభమస్తు కలెక్షన్స్ షాపింగ్ మాల్ వ్యవస్థాపకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను సన్మానించిన అంబేద్కర్ సంఘం



**జహీరాబాద్, ఫిబ్రవరి 22 (మన వార్త):** నూతనంగా ఎన్నికైన జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్, వైస్ చైర్మన్ కొత్తకాపు శిరీష లను మాణిక్ ప్రభు వీధి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ముందుగా చైర్మన్, వైస్ చైర్మన్లు మాణిక్ ప్రభు వీధి లో గల డాక్టర్ అంబేద్కర్ సామూహిక భవన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు నాయకులు కొత్తకాపు సురేందర్ రెడ్డి నీ, పైడిగుమ్మల్ సిద్ధూ లను అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అభినందిస్తూ, శాలువా పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో సుభాష్, లక్ష్మణ్, నర్సింలు, సికిందర్, రవి, శ్రీకాంత్, రవికాంత్, గౌతమ్ దేవ్, సురేష్, వినోద్, విజయ్, శ్రీనివాస్, అరుణ్, గౌతమ్, కృష్ణ, నాగేష్, ప్రభు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటిపై దాడిని ఖండించిన జగన్నాథ్



**జహీరాబాద్, ఫిబ్రవరి 22 (మన వార్త):** బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి నివాసంపై దాడి యత్నాన్ని బీజేపీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్ ఖండించారు. ఒక ప్రజా ప్రతినిధి ఇంటిపై దాడికి యత్నించడం అధికార కాంగ్రెస్ పార్టీ అహంకారానికి, దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని, విభిన్న అభిప్రాయాలను సహించలేని స్థితిలో అధికార పక్షం ఉందని విమర్శించారు. వెంకట రమణారెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించ లేక, ఆయన నివాసంపై రౌడీ మూకలను పురమాయించడం కాంగ్రెస్ ప్రతీకార రాజకీయానికి అద్దం పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రేవంత్ రెడ్డిలను ఓడించడాన్ని జీర్ణించుకోలేక, ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోలేక కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి కక్ష రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

# రైతుబంధు లేక సాగు ఎలా..?



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 22 (మన వార్త ప్రతినిధి);**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రైతులు ప్రస్తుతం రైతుబంధు నిధులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎంద్ర చందన్ పేర్కొన్నారు.ఆదివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు రైతుబంధు వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రస్తుతం ఆ హామీ అమలులో కాలయాపన చేస్తోందని విమర్శించారు.రైతుబంధు అందకపోవడంతో సాగు పనులు ప్రభావితమవుతున్నాయని తెలిపారు.ఇదే సమయంలో యూరియా ఎరువు కొరత రైతులను మరింత కష్టాల్లోకి నెట్టుతోందన్నారు.దుకాణాల్లో యూరియా లభ్యం కాకపోయినా,యాప్‌లో అందుబాటులో ఉన్నట్లు చూపించడం రైతులను గందరగోళానికి గురిచేస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుబంధు నిధులను విడుదల చేయడంతో పాటు,సరిపడా యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలని ఎంద్ర చందన్ డిమాండ్ చేశారు.రైతుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ కు ఘన సన్మానం



**గజ్వేల్ ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ తెలిపారు. తనను విశ్వసించి ఆదరించిన వార్డు ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిల ఆశీర్వాదంతో, వార్డు ప్రజల పూర్తి మద్దతుతో తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో 15వ వార్డు ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే స్పందించి పరిష్కరించే దిశగా అహర్నిశలు పనిచేస్తానని, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని వారు స్పష్టం చేశారు. అనంతరం నక్క రాములు గౌడ్ మిత్రులు వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కృష్ణ, మహేందర్, బాబు, మహేష్, వీరేశం గుప్తా, శ్రవణ్ పాల్గొన్నారు.

# గజ్వేల్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాం

**– మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగరావు...**

**– వైస్ చైర్ పర్సన్ దంపతులకు మిత్రుల ఘన సన్మానం...**

**గజ్వేల్, ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణ్ కర్ పద్మాబాయి, నర్సింగరావు దంపతులను ఆదివారం వారి మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు ఆశీస్సులతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు, ముఖ్యంగా 17వ వార్డు ఓటర్ల దీవెనలతో భారీ మెజారిటీతో గెలిచినందుకు వారు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో వైస్ చైర్ పర్సన్‌గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి హరీష్ రావుకు వారు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే దిశగా నిరంతరం పని చేస్తామని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేసిన వారు తెలంగాణ రాష్ట్రంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ముందంజలో ఉంచే విధంగా పని చేస్తామన్నారు. ఈ సంతోషకరమైన సమయంలో తమను ప్రత్యేకంగా సన్మానించిన మిత్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అమరేందర్ రావు, వెంకట్ రెడ్డి, రవి సురేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.




# సుతారి సంఘ భవనానికి నిధుల మంజూరుకే వినతి



**బెజ్జంకి, ఫిబ్రవరి 22(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సోము శంకరయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణని మర్యాద పూర్వకంగా కలిసి సుతారి సంఘం భవన మంజూరు కోసం నిధులు మంజూరు చేయాలనీ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సానుకూలంగా స్పందించి తొందరలోనే సుతారి సంఘ భవన నిర్మాణనికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల రాజేష్, దుగ్యాని మోహన్, బోయిని మల్లయ్య,కొంకటి సురేష్, యూత్ కాంగ్రెస్ బెజ్జంకి మండల వైస్ ప్రెసిడెంట్ బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేట అటవీ ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా అటవీశాఖ అధికారి జోజి...



**రామాయంపేట ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట అటవీ ప్రాంతాన్ని జిల్లా అటవీశాఖ అధికారి జోజి సందర్శించారు. పెరుగుతున్న ఎండల వేడికి అడవిలోని మూగజీవాలు నీటి కోసం ఇబ్బంది పడకుండా ఉండాలని, అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన మంచినీటి సాసర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అడవికి ఆనుకుని ఉన్న చెరువులను సందర్శించి, పక్షులు మరియు జంతువులకు నీటి సదుపాయం ఎంతవరకు అందుబాటులో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలంలో జంతువులు జనావాసాల్లోకి రాకుండా అడవిలోనే నీటి లభ్యత ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రామాయంపేట ఫారెస్ట్ డివిజన్ ఎఫ్ఆర్ఓ విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఎండాకాలం దృష్ట్యా అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అటవీ మార్గాల్లో ప్రయాణించేటప్పుడు ఎక్కడైనా మంటలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అడవిని రక్షించుకోవడం అందరి బాధ్యత అని ఆయన తెలిపారు.ఏరామాయంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలో వన్యప్రాణుల సంఖ్య గణనీయంగా ఉందని, ముఖ్యంగా చిరుత పులులు , ఎలుగుబంట్లు, మనుబోతులు వంటి క్రూర మృగాల సంచారం అధికంగా ఉందని వెల్లడించారు. అటవీ శాఖ అధికారుల అనుమతి లేకుండా ఎవరైనా అడవి లోపలికి వెళ్తే జంతువులు దాడి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి లోపలికి వెళ్లి ప్రమాదానికి గురైతే ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందవని స్పష్టం చేశారు.జలసాల మత్తులో కొందరు యువకులు ద్విచక్ర వాహనాలపై అడవిలోకి వెళ్లి అసంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అడవిని విహార కేంద్రంగా మార్చుకుని చట్టవిరుద్ధ పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని విద్యాసాగర్ హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది అక్కన్నపేట గ్రామ సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రతిపక్ష స్వరాలను అణిచివేత ప్రయత్నం...



**-బిజెపి నేతల హౌస్ అరెస్టుపై తీవ్ర విమర్శలు...**

**ఇల్లంతకుంట,ఫిబ్రవరి 22 ( మన వార్త ప్రతినిధి );**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ఖండించారు.కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటనను నిరసిస్తూ,సంఘీభావం తెలపడానికి సిద్ధమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచంద్రరావును హౌస్ అరెస్ట్ చేయడం సమంజసం కాదని బీజేపీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు,తాటిపల్లి వెంకటరమణారెడ్డి గారికి సంఘీభావం తెలపడానికి వెళ్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి,ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మరియు ఇతర బీజేపీ ప్రజాప్రతినిధులను పోలీసులు నిజాంబాద్ వెలుపల అడ్డగించి వెనక్కి పంపడం దురదృష్టకరమని.అలాగే,రాష్ట్ర అధ్యక్షులు సంఘీభావం తెలిపేందుకు బయలుదేరే సమయంలో హౌస్ అరెస్ట్ చేయడం,పలువురు ఎమ్మెల్యేలు,ఎంపీలను గృహ నిర్బంధంలో ఉంచడం ప్రజాస్వామ్య హక్కులను హరించడం కాదని విమర్శించారు.భూమల్ల అనిల్ కుమార్ అన్నారు,బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ చేయడం ద్వారా ప్రభుత్వం లక్ష్యం సాధించగలదని భావించడం భ్రమ,ప్రజలు జరిగిన సంఘటనను గమనిస్తున్నారు.రాబోయే రోజుల్లో ప్రజలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం చట్టం–సువ్యవస్థను కాపాడడంలో విఫలమైందని,ముఖ్యమంత్రి, హోం శాఖ,ఇతర శాఖలు కూడా తగిన విధంగా వ్యవహరించడం లేదని విమర్శించారు.తాటిపల్లి వెంకటరమణారెడ్డి పై దాడి రాష్ట్ర ప్రభుత్వ పతనానికి మొదటి రాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,ముత్తక్క,లొంకోజు చంద్రం,పినికాశి అనిల్,తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్,కూనబోయిన పరశురాం తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త పరార్, గాలింపు చిప్పటిను పోలీసులు...



**చేగుంట ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి)** భార్యను హత్య చేసి భర్త పరారైన ఘటన మండల కేంద్రంలోని చేగుంట లో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉప్పరి వరలక్ష్మి (33) కి 2015 సంవత్సరంలో నెల్లూరు జిల్లాకు చెందిన త్రిమూర్తులు తో వివాహం జరిగింది. వివాహం అనంతరం త్రిమూర్తులు ఇల్లరికంగా వచ్చి చేగుంటలోనే నివసిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కొడుకు సంతానం కలదు. గత కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారు జామున మృతురాలు వరలక్ష్మి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో భర్త త్రిమూర్తులు తలపై పారతో బలంగా కొట్టడంతో వరలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం ఆమె మెడలో ఉన్న పుస్తెల తాడు, సెల్‌ఫోన్, ఇంట్లోని నగదును తీసుకుని పరారయ్యాడు. మృతురాలి అక్క ఉప్పరి సంతోషిని ఇచ్చిన ఫిర్యాదు తో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి వెల్లడించారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే తమ లక్ష్యం



**–ఈ అభ్యాస అకాడమీ చైర్మన్ డాక్టర్ ఫణి పవన్ శాస్త్రి...**

**గజ్వేల్ ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా ఈ అభ్యాస అకాడమీ దృష్టి సారించినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ ఫణి పవన్ శాస్త్రి పేర్కొన్నారు. గజ్వేల్ లో ఆదివారం జిడిఆర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన లేవల్ – 2 ప్రతిభా పరీక్షలకు విశేష స్పందన లభించగా, ఇందుకు ఈ అభ్యాస అకాడమీ అనుబంధ పాఠశాలలు దృష్టి సారించినట్లు చెప్పారు. రెండు దశల్లో ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తుండగా, తొలి దశలో రాష్ట్రంలోని 275 అనుబంధ పాఠశాలల్లో నిర్వహించి 25 వేలకు పైగా విద్యార్థులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ ప్రతి తరగతి నుండి 1, 2, 3 ర్యాంకులు సాధించిన 12 వేలకు పైగా విద్యార్థులకు రెండవ దశ ప్రతిభా పరీక్షలను రాష్ట్రం లోని 15 కేంద్రాల్లో ఏక కాలంలో కే సాట్ ఒలంపియాడ్ ఓఎంఆర్ విధానంలో నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే రెండవ దశలో రాష్ట్ర స్థాయిలో 1, 2, 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాద్ లో 12వ అభ్యాసోత్సవ్ నిర్వహించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు ఈ అభ్యాస్ అకాడమీ తెలంగాణ ప్రాంత సీఈఓ మణికంఠ పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక నైపుణ్యం, తార్కిక ఆలోచనను ప్రోత్సహించడం లక్ష్యమని వారు వివరించారు.

## దివంగత వైయస్సార్ కృషితో...

**ప్రధాన పట్టణాలకు దీటుగా రూపుదిద్దుకుంటున్న గజ్వేల్**

**–గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి...**

**గజ్వేల్ ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** దివంగత వైయస్సార్ కృషి ఫలితంగా రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలకు దీటుగా గజ్వేల్ ప్రాంతం రూపుదిద్దుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతో తూప్రాన్, ములుగు ప్రాంతాలు పరిశ్రమల స్థాపనకు కేంద్ర బిందువుగా మారగా, మారుతున్న పరిస్థితుల్లో గజ్వేల్, వర్గల్ మండలాల్లో సైతం పరిశ్రమలు విస్తరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా జంట నగరాలకు సమీపంలో ఉండడం కలసి వస్తుండగా, రైల్వే లైన్, నూతన రోడ్ల నిర్మాణం వంటి వసతులు ఇందుకు దోహదపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు తమ వాణిజ్య వ్యాపార విపణిలు ప్రారంభించగా, త్వరలోనే ఊహించని అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం హైదరాబాద్ పరిసర ప్రాంతాలలోని పరిశ్రమలను తరలిస్తుండడంతో గజ్వేల్ ప్రాంతానికి కలిసి వచ్చే అంశంగా మారిందని, దీంతో నిరుద్యోగ యువతకు చక్కటి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, నేతలు నాయిని యాదగిరి, ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, రమేష్ గౌడ్, గుంటుకు శ్రీనివాస్, నేత నాగరాజు, వెంకట్ గౌడ్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



## పారుకం కాల్వలో పెరుగుతున్న చెట్లు –పట్టించుకోని ఫీల్డ్ అసిస్టెంట్



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:22** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజల ఆయకట్టు పరప్ర దాయని సింగసముద్రం నుండి వచ్చే సాగునీటి కాలువ బోజార్ల పంపు వద్ద విపరీతమైన గడ్డి, నాచు పేరుకపోయి పారుకం కాలువల కింద నాటు వేసిన పంట పొలాలు నీరందక ఎండిపోయి బీడు గా మారుతున్నాయి. ఇలాగైతే వేసిన పంట పొలాలు పశువులకు మేతగా మారే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు రైతులు బోజార్ల పంపు వద్ద పేరుకుపోయిన గడ్డిని తొలగించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు రైతులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇట్టి కాలువను జాతీయ ఉపాధి హామీ పథకం కింద శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు సంబంధిత అధికారులను కోరారు

## గ్రామ సమగ్ర సంక్షేమ సాధనలో మహిళల నాయకత్వం కీలకం

**–తాడికల్ సర్పంచ్:దుర్గపు సుజాత–తిరుపతి...**

**శంకరపట్నం:ఫిబ్రవరి22(మనవార్త ప్రతినిధి)** జాతీయ గ్రామీణ అభివృద్ధి,పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ లో ఈనెల 16 నుండి 19 వరకు జరిగిన ప్రతిష్టాత్మక శిక్షణ కార్యక్రమంలో శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత–తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ఈ శిక్షణ ద్వారా గ్రామస్థాయిలో మహిళా నాయకుల సామర్థ్యాలను పెంపొందించడం,స్థానిక పాలనలో వారి పాత్రను బలోపేతం చేయడం,మహిళా సాధికారతకు దిశానిర్దేశం చేయడం ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి,పారదర్శక పాలన,సమగ్ర సంక్షేమం సాధనలో మహిళా నాయకత్వం కీలకమని అన్నారు. మహిళా నాయకత్వానికి,శక్తినిచ్చే ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీకే బంజారా సర్పంచ్ మాలోత్ జ్యోతి,డేవిడ్ పాల్గొని మంచి నుంచి సందేశం ఇచ్చారని తెలిపారు.



## లైసెన్స్ లేకుండా కిరాణా షాప్ నిర్వహణ



**–ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు...**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామం ప్రారంభంలో ఉన్న ఒక కిరాణా దుకాణం లైసెన్స్ లేకుండా నిర్వహించబడుతూ, వినియోగదారుల నుంచి ఎంఆర్పీ ధరల కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చింతలపల్లి గ్రామానికి చెందిన అడ్డూరి అనిల్ తన పిల్లలను కిరాణా సరుకుల కోసం దుకాణానికి పంపగా, గోల్డ్ డ్రాప్ ఆయిల్‌పై ఎంఆర్పీ ధర కంటే రూ.5 అధికంగా వసూలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అడ్వాన్స్ నిర్మల్ సర్కులకు ..ప్యాకెట్‌పై రూ.2 అదనంగా తీసుకున్నట్లు వెల్లడించారు. గ్రామ కార్యదర్శిని లైసెన్స్ ఉందా లేదా అడగగా లైసెన్స్ లేదు అని చెప్పడం జరిగింది. అధిక రేట్లు తీసుకోవడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, లైసెన్స్ లేకుండా దుకాణం నిర్వహణపై మరియు ఎంఆర్పీ ధరల కంటే ఎక్కువగా వసూలు చేస్తున్న అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వినియోగదారుల హక్కులను ఉల్లంఘించే విధంగా జరుగుతున్న ఈ చర్యలపై కన్స్యూమర్ ప్రొటెక్షన్ శాఖ అధికారులు విచారణ చేపట్టి, గ్రామ పంచాయతీ లైసెన్స్ లేనందున అట్టి కిరాణా షాపులు క్లోజ్ చేయాల్సిందిగా గ్రామస్తులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పుస్తె మట్టెలు పంపిణీ...



**– సూపర్వైజర్: రెడ్డవేని వెంకటేష్...**

**శంకరపట్నం:ఫిబ్రవరి22(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద పుస్తె మట్టెలు అందజేసినట్లు డైరీ సూపర్వైజర్ రెడ్డవేని వెంకటేష్ తెలిపారు. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గౌరవేని సదయ్య–పుష్ప దంపతుల కుమార్తెలైన కవల పిల్లలు పూజ,తేజ మరియు నల్లవెంకయ్యపల్లి గ్రామానికి చెందిన పొద్దుటూరి సుజాత–భాస్కర్ రెడ్డి దంపతుల కుమార్తె రుచిత పెళ్లి ఆదివారం రోజున జరగగా కరీంనగర్ డైరీలో పాలు పోసినందుకుగాను కళ్యాణ లక్ష్మి పథకం కింద పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరీ అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్,సూపర్వైజర్ రెడ్డవేని వెంకటేష్,సంస్థ కార్యదర్శి రజిత,భాస్కర్ రెడ్డి డైరెక్టర్ పొద్దుటూరి కొండారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆలోచనలే విద్యార్థుల ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి మూలము



**–సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ...**


**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 22**విద్యార్థులకు స్కౌట్స్ & గైడ్స్ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, సేవభావం,ఉత్తమ నడవడిక అలవడుతుందని,ఉత్తమ ఆలోచనలే విద్యార్థుల ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి మూలమని సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జాడి రామకృష్ణ అన్నారు. స్కౌట్స్ & గైడ్స్ వ్యవస్థాపకులు రాబర్ట్ స్మిత్ లార్డ్ బడెన్ పావెల్ 169వ జయంతి, ప్రపంచ ఆలోచనా దినోత్సవాన్ని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించనైనది. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ, సర్వ మత ప్రార్థనల (ఆల్ ఫేత్ ప్రేయర్ ) కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిరికొండ SI రామకృష్ణ బడెన్ పావెల్, క్లెయిర్ స్మిత్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించనైనది. తదనంతరం ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్. ఐ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే మంచి అలవాట్లు, క్రమశిక్షణ,మానవీయ విలువలను పెంపొందించుకోవాలన్నారు. ఉత్తమ వ్యక్తిత్వమే ఉన్నత స్థానానికి మూలమని,విద్యార్థులు చదువులలో రానిస్తూ జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర భాధ్యులు కె. సాల్మన్ మాట్లాడుతూ సమాజం కోసం జీవితాలను త్యాగం చేసిన పావెల్, క్లెయిర్ స్మిత్ దంపతుల స్ఫూర్తితో విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలన్నారు. ప్రజల ఆలోచనలు వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సమాజ హితానికి ఉపయోగపడాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం మెరుగైన మరియు శాంతియుత ప్రపంచాన్ని నిర్మించడానికి దోహద పడుతుందని,ఈ సంవత్సరం 'మన స్నేహం' అనే ప్రధాన అంశంతో ప్రపంచమంతా స్నేహం పరిడవిల్లాలనే ఆకాంక్షతో కృషి చేస్తుందన్నారు. స్నేహం వర్ధిల్లాలని ప్రతి ఒక్కరం మత సామరస్యం, సోదరాభావంతో పరస్పర సహకారాన్ని అందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ కెప్టెన్ వనిత ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కుటుంబంతోనే సంతోషం : అయిత సత్యనారాయణ



**గజ్వేల్ ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** ఉమ్మడి కుటుంబంతోనే సంతోషం ఉంటుందని కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ అన్నారు ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ పుష్పలత దంపతుల కుమార్తెలు అల్లుళ్ళు రేణికుంట శ్వేతా కృష్ణా దంపతులు, ఉప్పలంచ జ్యోతి సంతోష్ కుమార్ దంపతులకు వడి బియ్యం పోసి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ ఉరుకుల పరుగుల జీవితంలో కుటుంబంతో కలిసే క్షణాలను కొంతమంది వీడుతున్నారని అలా కాకుండా ఉమ్మడి కుటుంబంతో జీవించి అప్పుడప్పుడు అందరూ ఒకచోట కలుసుకొని వేడుకలు నిర్వహిస్తూ అందరితో కలిసిమెలిసి ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని, సమాజంలో వ్యక్తుల సంతోషానికి భద్రతకు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పునాది అని, ఉమ్మడి కుటుంబంలో పెద్దల మార్గదర్శకత్వం వారి అనుభవాలు యువతకు సరైన దిశను చూపుతాయని, ఒకరికి ఒకరు తోడుగా ఉండటం వల్ల కష్టసుఖాల్లో పాలుపంచుకునే వీలుంటుందని, పండుగలు శుభకార్యాలు, ఉమ్మడి కుటుంబంలో జరుపుకోవడం వల్ల మన సంస్కృతి సాంప్రదాయాలు వచ్చే తరానికి అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సత్యనారాయణ పుష్పలత కుటుంబ సభ్యులు, వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు

## ఎలుగుబంటి వేషం–కోతులు ఉరుకుడే ఉరుకుడు..



**– గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందించిన గ్రామస్తులు...**

**శంకరపట్నం:ఫిబ్రవరి22(మనవార్త ప్రతినిధి)**నిత్యం కోతులతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల బాధలు తొలగించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. కోతులు ఎలుగుబంటీలకు భయపడతాయి కాబట్టి ఎలుగుబంటీలను పోలిన దుస్తులను ధరించి కోతులను భయపెడుతున్నారు. నిజమైన ఎలుగుబంటీలు వస్తున్నాయనుకొని భయపడి కోతుల గుంపు పరుగులు పెడుతుంది. ఇదెక్కడో కాదండి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలోనిది. ఎన్నో రోజుల నుండి కోతుల బెడదతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఎలుగుబంటి వేషధారణతో గ్రామస్తులకు కోతుల బెడతతో ఉపశమనం లభించినట్లయింది. దీంతో గ్రామస్తులు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అభినందిస్తున్నారు. గ్రామ సర్పంచ్ ఎగ్గని శ్రీలత–రమేష్,ఉప సర్పంచ్ చింతం రాజేశం,వార్డు సభ్యులు ఉన్నారు.

## ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన ధ్రువీకరణ పత్రాలను మరియు డ్రైవింగ్ లైసెన్స్ ల తనిఖీ




**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట్ ఫిబ్రవరి: 22** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల ఎస్సై రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులోని డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది, అదేవిధంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కేసులు తప్పనిసరి ఇలా అన్నారు మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రిపై కేసు తప్పనిసరి అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి ఉండాలని ఎస్సై రాహుల్ రెడ్డి ఇలా అన్నారు

# పేకాట స్థావరం పై ఎస్ఐ దాడి



**జహీరాబాద్, ఫిబ్రవరి 22 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం రాజోల గ్రామ పరిధి అడవి ప్రాంతంలో పేకాట ఆడుతున్న స్థావరం పై హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ దాడి చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న అయిదు గురుని అదుపులోకి తీసుకుని, 52 పేకాట ముక్కలను, అయిదు మొబైల్ ఫోన్ లను, 2 వేల ఒక వంద రూపాయలను స్వాధీన పరుచుకున్నాయి. అనంతరం పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసి, చట్ట వ్యతిరేక చర్యలు ఎవరు చేసినా చట్టాన్ని అనుసరించి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేర నివారణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ ఇంటర్నేషనల్ ఉత్తమ జిల్లా చైర్ పర్సన్ అవార్డు అందుకున్న ఆకుల సుఖేందర్



**చేగుంట ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి)** చేగుంట లయన్స్ క్లబ్ నుండి జిల్లా స్థాయిలో 2024 మరియు 2025 ఉత్తమ జిల్లా చైర్ పర్సన్ అవార్డును డిస్ట్రిక్ గవర్నర్ లయన్ నాగేష్ పంపాటి చేతులమీదుగా సికింద్రబాద్ లోని లయన్స్ భవనంలో అందుకోవడం జరిగింది ఈ అవార్డు ను పలు సేవా కార్యక్రమాలు చేసిందుకు అవి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు,ఆరోగ్య శిబిరాలు నిర్వహించి బడుగు, బలహీన వర్గాలకు,పేదవారికి చేసిన సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డును అందించడం జరిగింది అని గవర్నర్ నాగేష్ పంపాటి సభా వేదికపై అన్నారు, ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఈ అవార్డుతో నాలో సేవాభావం పెంపొందించడం జరిగిందని లయన్ ఆకుల సుఖేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తి, బుర్క నాగరాజు,రజనకు రామచంద్రం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మనోరంజన మానసిక ఉల్లాసం కొరకు క్రికెట్ ఆటలు

**-క్రికెట్ అడిపించిన 81 బీఎన్ బేటాలియన్ కమాండంట్ ముకేష్ కుమార్ సింగ్...**

**వాజేడు పిబ్రవరి 22 మనవార్త** వాజేడు పోలీస్ స్టేషన్లో 81 బీఎన్ సీఆర్పిఎఫ్ బేటాలియన్ కామాండెన్ట్ ముకష్ కుమార్ సింగ్ బేటాలియన్ సభ్యులకు అటవీ ప్రాంతంలో కుంబింగ్ చేసి ఏళ్ళిరావడంతో మనోరంజన కొరకు, ఒత్తిడిని తగ్గించుటకు, మానసిక ఉల్లానం పెంపోందించుటకు,ఒత్తిడిని తగ్గించి ఉపశమనం కల్గించి ఏకగ్రతను పెంచుటకు స్టేషన్ ప్రాంగణంలో క్రికెట్ అటను బేటాలియన్ సభ్యులతో ఆడారు.



## సర్వీస్ రోడ్లు పునర్ప్రారంభం...

**-పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్...**


**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 12 వార్డు పగిడిపల్లిలో గత 15 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సర్వీస్ రోడ్డును ఏదైతే ఉందో అది కడమంచి రాములు ఇంటి దగ్గర ఆగి పోవడం జరిగింది. ఆ రోడ్డు ఇప్పుడు పునర్ప్రారంభం కావాలంటే స్థానిక ప్రజలు సహకరించాలని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిన వార్డు కౌన్సిలర్ తోటకూర విజయలక్ష్మి వెంకటేష్ , గ్రామ పెద్దలు యూత్ సభ్యులు మాట్లాడిన తర్వాత అందరూ కలిసి ఆ సర్వీస్ రోడ్లు క్లియర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ వార్డులో ఉన్న అన్ని సమస్యలను స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధి చేస్తామని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళం...

**-జడ్జరి దేవరాజ్ ఉప సర్పంచ్ కు తోటి క్లాస్మేట్స్ సన్మానం...**


**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 22(మన వార్తా ప్రతినిధి )** రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మండలం, రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జజ్జరి దేవరాజ్ ఘనంగా శాలువా కప్పి పూల మాలలతో సన్మానించిన తోటి విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో స్కైలాబ్ మయూర చారి కరికే నర్సింలు సాగరు రాజు మౌలాలి సత్తయ్య సత్యనారాయణ దేవయ్య శంకర్ దేవరాజు బాలచందర్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలిసి తిమ్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్గా ఇటీవలే ఎన్నుకోబడిన జజ్జరి దేవరాజు ను ఘనంగా సన్మానించుకున్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రాచర్ల తిమ్మాపూర్ గ్రామ ఉపసర్పంచ్ జజ్జరి దేవరాజ్ పేరుపేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## నిరుపేద ఆడ బిడ్డ వివాహానికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు 21000 వేల రూపాయలు పట్టుచీర సహాయం

**-రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరద్ నాయక్...**

**కల్వకుర్తి. ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి**కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీ కి చెందిన మూణావత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల వివాహానికి 21000 వేల రూపాయలు పట్టుచీర ను రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మూడవత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల వివాహానికి హాజరై ఇట్టి సహాయాన్ని అందించడం జరిగింది. అలాగే గానుగుమల్ల తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ సేవ్య నాయక్ 20000 వేల రూపాయలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా శారద కిషన్ దంపతులు మాట్లాడుతూ తమ ఆడబిడ్డ మంజుల పెండ్లికి పెద్దన్నల పెద్ద మనసుతో సహాయం చేసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అలాగే స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కడ్తాల్ మండలం లో ఏ నిరుపేద ఆడబిడ్డకు పెళ్లి చేయాలన్న అట్టి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉండి ఆర్థిక సహాయం చేస్తుందని ఈరోజు గనుగు మల్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన మునావత్ శారద కిషన్ దంపతుల కూతురు మంజుల పెళ్ళికి తమ చారిటబుల్ ట్రస్ట్ తరపున 21 వేల రూపాయలను అలాగే పట్టుచీరను ఇవ్వడం జరిగిందని స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ 20వేల రూపాయలను ఇవ్వడం జరిగిందని మొత్తం 41 వేల రూపాయలను ఒక పట్టు చీరను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శీను నాయక్ చాంది లక్ష్మణ్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు నాయకులు సక్రు మునేష్ హరి రాకేష్ మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్



**కల్వకుర్తి ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండలశీ మైసిగండి గ్రామపంచాయతీ కీ చెందిన కేతావత్ బన్సీలాల్ ఉదయం అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఇట్టి విషయం మైసిగండి టిఆర్ఎస్ నాయకులు ద్వారా తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ కేతావత్ బన్సీలాల్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చి ఏలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తను చేయడానికి ముందుంటానని తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తన ట్రస్టు ద్వారా తక్షణసాయంగా 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది.కేతావత్ బన్సీలాల్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ డబ్బులు అందరి దగ్గర ఉంటాయి కానీ దానం చేసే గుణం గొప్ప వ్యక్తులకు మాత్రమే ఉంటుంది అలాంటి గొప్ప వ్యక్తుల్లో కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ఒకరని వారికి తమ కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్, ప్రేమ జవహర్లాల్ నాయక్, మాజీ సర్పంచ్ తులసీరాం నాయక్,మాజీ ఎంపీటీసీ సక్రీ, నాయకులు గోపాల్,శ్రీను, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కౌన్సిలర్ కప్ప మమత పోచయ్యకు ఘన సన్మానం



**-వార్డ్ అభివృద్దే ధ్యేయం కప్ప మమత పోచయ్య...**

**గజ్వేల్ ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కౌన్సిలర్ గా తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కప్ప మమత పోచయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం వారు వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, స్వయంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మమత పోచయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించి, తన ఘన విజయానికి ఎంతగానో సహకరించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రతాప్ రెడ్డికి, అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారందరికీ తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. వార్డులో ప్రజలు ఎదుర్కొనే ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోనే 1వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఒక ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు.

## కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో రామారావుపల్లి లో మెగా వైద్య శిబిర నిర్వహణ




రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వారిచే రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కొమ్ము విద్యాసాగర్ గారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ వాణి-గంగస్వామి గారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ మెగా వైద్య శిబిరంలో సుమారుగా 160 మందికి పైగా ప్రజలకు బిపి, జిఆర్బిఎస్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి డాక్టర్ విద్యా ప్రకాష్ గారు ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యలపై సలహాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. అధిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రికి రావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాణి-గంగస్వామి మాట్లాడుతూ కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఆసుపత్రి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కొమ్ము సాగర్ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించి విజయవంతం చేసినందుకు గ్రామ సర్పంచ్ గారికి మరియు పాలకవర్గానికి గ్రామపంచాయతీ సిబ్బందికి మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిర ఏర్పాటు నిర్వహణకు సహకరించిన కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ కుమార్, మార్కెటింగ్ హెడ్ కోట కరుణాకర్, టీం లీడర్ దాసరి శ్రీకాంత్ మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కొమ్ము విద్యాసాగర్, క్యాంపు కోఆర్డినేటర్ వేముల శ్రీకాంత్ మరియు నర్సింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నూతనంగా ఎన్నికైన చైర్మెన్ ,వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించారు. స్థానిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు. సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం మునిసిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ ఆలీ (జావిద్) లను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానని,ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. స్థానిక ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని,పట్టణ అభివృద్ధి,సంక్షేమం నా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూపతి సంతోష్, జిల్లా నాయకులు ఖాజా ఖాన్, టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు కందుకూరి రాజు, అంబాల రాజు, కొక్కుల శ్రీరామ్, రచ్చ రవి కృష్ణ, గుండా రాజేంద్రప్రసాద్, జర్నలిస్టు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి

**-ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న...**
**-రూరల్ సిఐ శ్రీను,ఎస్సై సౌజన్య...**



**బెజ్జంకి, ఫిబ్రవరి 22(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామం లో సిద్దిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను పర్యవేక్షణలో, బెజ్జంకి ఎస్సై సౌజన్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను,ఎస్సై సౌజన్య వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు రోడ్డు భద్రతకు సంబంధించిన పుస్తకాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించలానీ,రోడ్డ ప్రమాదాల నివారణపై ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని , ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతి వేగం, మరియు మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రాణ నష్టాల గురించి వివరించారు. అరైవ్ అలైవ్ అంటే ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని,రోడ్డు ప్రమాద రహిత సమాజం కోసం పోలీసులు చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రజలందరూ సహకరించాలని ఎస్సై సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఏ ఎస్సై శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలు..

**-భయాందోళనలకు గురవుతున్న స్థానిక ప్రజలు....**

**జమ్మికుంట, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గుప్త నిధుల కోసం తవ్వకాలను చేపట్టారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత వారం రోజుల నుండి స్థానిక వ్యక్తి సహాయంతో వేరే జిల్లాల నుండి కోయ పూజారులను, ముస్లిం గురువులను, తీసుకొచ్చి వారం రోజుల నుండి తవ్వకాలను స్థానిక మహబూబ్ అలీ పట్టా భూమిలో అక్రమంగా గుప్త నిధుల కోసం శనివారం రోజున అర్ధరాత్రి తవ్వుతుండగా ఏవో శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికంగా ఉండే ప్రజలు వచ్చేసరికి ఆ భూమిలో మంటలు పెట్టినట్టు వ్యక్తులు గమనించి వారి దగ్గరికి వెళ్లి ప్రశ్నించగా స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో తవ్వకాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి ఘటనలో ఈ ప్రాంతంలో ఏనాడు జరగలేదు. గుప్త నిధుల కోసం వచ్చిన పూజాలను చూసి వారు చేసిన పూజలను చూసి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న మాజీ ప్రజాప్రతినిధిపై వేరే జిల్లా నుండి ఇక్కడికి వచ్చి తవ్వకాలు చేపట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన చైర్మెన్..



**జమ్మికుంట, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో రేవూరి కళ్యాణ్ రామ్ కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా మున్సిపల్ చైర్మన్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) బాధితున్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సమస్యలు తీర్చడానికి వారి ఇంటికి కొడుకులా ఉంటానని హామీ ఇచ్చి భరోసా కల్పించారు.

## శివాలయంలో చైర్మెన్ ప్రత్యేక పూజలు..




**జమ్మికుంట, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి):**ఆబాది జమ్మికుంట శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి ఆలయంలో మున్సిపల్ నూతన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాలలో పలు సమస్యల గురించి చైర్మన్ వివరించగా కమిటీ సభ్యుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మైస శిరీష రవి,ఎగిత సుజాత, అశోక్, ఆలయ అర్చకులు ఫణి ఆలయ చైర్మన్ రావికంటి సదాశివుడు కమిటీ సభ్యులు జక్కే రవీందర్, సాంబయ్య, శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న




**ములుగు జిల్లా ఫిబ్రవరి 22 మన వార్త ప్రతినిధి** ములుగు జిల్లాలో సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ విడత మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మరోసారి ఫలితాన్ని ఇచ్చింది. శుక్రవారం నిర్వహించిన ఈ శిబిరం ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ కు తరలించిన ములుగు నియోజకవర్గ ప్రజలు ఆదివారం విజయవంతంగా ఆపరేషన్ చేయించుకొని సురక్షితంగా ములుగు చేరుకున్నారు. కంటి సమస్యలతో ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ శిబిరం ఆశాకిరణంగా మారింది. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో అత్యాధునిక పద్ధతులతో ఆపరేషన్లు నిర్వహించగా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా తిరిగి రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. "డబ్బుల్లేక ఆపరేషన్ వాయిదా వేసుకుంటూ వచ్చాం. ఇప్పుడు ఉచితంగా కంటి చూపు వచ్చింది. జంపన్న గారికి జీవితాంతం రుణపడి ఉంటాం" అని లబ్ధిదారులు భావోద్వేగంగా తెలిపారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, "పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సేవే నా లక్ష్యం. కంటిచూపు లేని వారి జీవితాల్లో వెలుగు నింపడం కంటే పెద్ద పుణ్యం లేదు. ముందు ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి" అని స్పష్టం చేశారు ములుగు నియోజకవర్గంలో ఇప్పటివరకు నిర్వహించిన 25 విడతల ఉచిత కంటి శిబిరాల ద్వారా వైల మందికి చూపు ప్రసాదించడం విశేషం. ప్రజా సేవే పరమోన్నత ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, నాయకులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## మురళీకృష్ణుడిగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహుడు...



**-పోన్న వాహన సేవలో ఊరేగిన లక్ష్మీ నరసింహ స్వామి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22**తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ రోజు ఆదివారం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధన అనంతరం ఉదయం శ్రీ స్వామి వారిని శ్రీ కృష్ణాలంకారము (మురళీకృష్ణుడు) అలంకార శేవలో అలంకరించి భక్తుల దర్శనార్థం తిరువీధులలో ఊరేగింపు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీ పంచారాత్రాగమ శాస్త్రానుసారం ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు యజ్ఞాచార్యులు వేద పండితులు అర్చక బృందం పారాయణికులు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి జె. భవాని శంకర్ ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శ్రీ స్వామివారి అలంకార సేవను తన భుజస్కంధాలపై మోశారు. అనంతరం అర్చక స్వాములు శ్రీకృష్ణ అలంకారం యొక్క విశిష్టతను శ్రీ స్వామివారి కల్యాణ మండపం వద్ద భక్తులకు వివరించారు. శ్రీకృష్ణాలంకారము మురళీ కృష్ణుడు అలంకార సేవ విశిష్టత...భగవానుని దశావతారాలలో శ్రీకృష్ణ అవతారము ఎన్నో విశేషములతో కూడినది. శ్రీకృష్ణ భగవానుడు (మురళీకృష్ణుడిగా) "వేణు గోపాలస్వామి" జగత్ ప్రసిద్ధమైన తత్వమిది. వేణునాదము వేదనాదమని వైకుంఠంలోని తత్వమును కంటే ఆనంద కరమైనదని భగవానుడు బృందావనంలో వినిపించే వేణునాదం అన్ని లోకాలను మైమరపింప చేస్తూ ఉందని మహర్షులు పొందిన ఆనందము మాటలకు అందనిదని భాగవతం చెబుతుంది. సామాన్యులు మొదలు బ్రహ్మాది దేవతల నిర్యంతము సమ్మోహన పరచిన ఈ వేణువు యొక్క వృత్తాంతమును స్మరిస్తే సర్వస్వము త్యజంచి భగవానుని శరణు వేడిన తీరు ముక్తి ప్రదామని స్పష్టంగా కనిపిస్తుంది. వేణు గానం వినడం మురళీకృష్ణ దర్శించడం కన్నులకు చెవులకు ఇంద్రియములన్నింటికీ కూడా ఉపశమనమని లీలాశుకులు అంటారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు మురళీకృష్ణుడు అలంకారం లో భక్తకోటిని అనుగ్రహించుట విశేషమైనదని తెలిపారు. పోన్న వాహన శేవలో నరసింహుడు...ఆదివారం సాయంకాలం శ్రీ స్వామి వారి ఆలయంలో నిత్యారాధన అనంతరం రాత్రి శ్రీ స్వామి వారిని పొన్న వాహన సేవలో అలంకరించి భక్తుల దర్శనార్థం తిరు విధులలో ఆలయ ప్రధాన అర్చకులు , ఉప ప్రధాన అర్చకులు , వేద పండితులు , అర్చక బృందం , పారాయణికులు అత్యంత వైభవంగా ఊరేగింపు వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో ఆలయ అధికారులు , ఉద్యోగ సిబ్బంది , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ఆనంద పరవశులయినారు.



## శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట, ఫిబ్రవరి 22( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో పి.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ పొనగంటి సాత్విక్ పటేల్ తన జన్మదిన వేడుకలను మానసిక వికలాంగుల పాఠశాలలో జరుపుకున్నారు. పి.ఎస్.కె ఫౌండేషన్ ద్వారా మానసిక వికలాంగుల పాఠశాలలో నూతనంగా టాయిలెట్స్ ను కట్టించి తన జన్మదినం సందర్భంగా ఈరోజు తన తండ్రి అయిన పొనగంటి సంపత్ చేతుల మీదుగా ప్రారంభించారు. పి.ఎస్.కె ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష మంది నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చడం అదేవిధంగా విద్యార్థులకు బుక్స్ తదితర విద్యకు సంబంధించిన సామాగ్రిని ఏర్పాటు చేయడం పై తన తండ్రి అయిన పొనగంటి సంపత్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా యువత ఒక మంచి త్రోవలో వెళ్లాలని తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని సమాజంలో జనన మరణాలు సహజం మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మనం ఏదో ఒక విధంగా మంచి పేరును తీసుకురావడం ప్రతి ఒక్క యువకుడి బాధ్యత. సమాజంలో నిత్యం ఎన్నో రూపాయలను ఖర్చు చేస్తూ ఉంటాం ఇలాంటి ఒక ఫౌండేషన్ ద్వారా పదిమంది నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చడం చాలా గొప్ప కార్యక్రమాన్ని నా కుమారుడైన పొనగంటి సాత్విక్ పటేల్ చేయడం నాకు చాలా గర్వకారణం అని పొనగంటి సంపత్ తెలిపారు. ఇప్పటి వరకూ పి.ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ సాత్విక్ పటేల్ ఆధ్వర్యంలో 1,00000 మందికి పైగా నిరుపేదల ఆకలి తీర్చడం తండ్రిగా గర్వంగా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మధు , శ్రీధర్, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ రొట్టె వేగవంతమైన జీవనంలో సులభ ఆహారం



**డెస్క్,** నగర జీవనంలో విస్తృత వినియోగం డబుల్ రొట్టె నేటి పట్టణ జీవనంలో సాధారణ అల్పాహారంగా మారిందని ఆహార నిపుణులు చెబుతున్నారు. బేకరీల్లో సులభంగా లభించే ఈ ఆహారం ఉదయం తొందరలో ఉండే వారికి త్వరగా సిద్ధమయ్యే ఎంపికగా నిలుస్తుందని పేర్కొంటున్నారు. పాలు, జామ్, వెన్న, ఆమ్లెట్‌లతో కలిసి డబుల్ రొట్టెను ఎక్కువగా వినియోగిస్తున్నారని చెబుతున్నారు. తయారీ విధానం, రకాలు గోధుమ పిండి లేదా మైదాతో తయారయ్యే డబుల్ రొట్టెలు మార్కెట్‌లో వివిధ రకాలుగా లభిస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. వైట్ బ్రెడ్, బ్రౌన్ బ్రెడ్, మల్టిగ్రెయిన్ రొట్టెలు వంటి ఎంపికలు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటున్నారు. పోషక విలువల పరంగా గోధుమ రొట్టెలు మెరుగైనవని నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్య పరంగా గమనించాల్సిన అంశాలు డబుల్ రొట్టెలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండటంతో శరీరానికి తక్షణ శక్తి అందుతుందని చెబుతున్నారు. అయితే మైదాతో తయారైన రొట్టెలను అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. పరిమిత వినియోగమే మేల డబుల్ రొట్టెను పూర్తిస్థాయి భోజనానికి ప్రత్యామ్నాయంగా కాకుండా, తాత్కాలిక అల్పాహారంగా మాత్రమే వినియోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆకుకూరలు, గుడ్లు, పండ్లతో కలిపి తీసుకుంటే పోషక విలువ పెరుగుతుందని చెబుతున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా పరిమితంగా డబుల్ రొట్టెను తీసుకుంటే మంచిదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ధూమపానం ఆరోగ్యానికి నిశ్శబ్ద శత్రువు



**డెస్క్,** పెరుగుతున్న అలవాటు, పెరుగుతున్న ప్రమాదం ధూమపానం నేటి సమాజంలో ఆరోగ్యానికి అతిపెద్ద ముప్పుగా మారిందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. సిగరెట్, బీడీ వంటి పొగాకు ఉత్పత్తుల వినియోగం యువతలో కూడా పెరుగుతోందని పేర్కొంటున్నారు. మొదట అలవాటుగా ప్రారంభమైన ఇది క్రమంగా వ్యసనంగా మారి ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని చెబుతున్నారు. శరీరంపై తీవ్రమైన ప్రభావం ధూమపానం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం అధికమని వైద్యులు చెబుతున్నారు. పొగలో ఉన్న హానికర రసాయనాలు రక్తప్రసరణను ప్రభావితం చేసి అనేక అవయవాల పనితీరును దెబ్బతీస్తాయని పేర్కొంటున్నారు. పక్కవారికి కూడా పొగ ద్వారా హాని కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యసనంగా మారే ప్రమాదం నికోటిన్ అనే పదార్థం వల్ల ధూమపానం అలవాటుగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒకసారి వ్యసనంగా మారితే మానుకోవడం కష్టమవుతుందని పేర్కొంటున్నారు. యువతలో ఆసక్తి, ఒత్తిడి, స్నేహితుల ప్రభావం వల్ల ధూమపానం ప్రారంభమవుతుందని సూచిస్తున్నారు. మానుకోవడమే ఆరోగ్య రక్షణ ధూమపానం మానేయడం ద్వారా శరీరం క్రమంగా కోలుకునే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. వ్యాయామం, కౌన్సెలింగ్, కుటుంబ మద్దతు తీసుకోవడం ద్వారా ఈ అలవాటును విడిచిపెట్టవచ్చని సూచిస్తున్నారు. ధూమపానం వల్ల కలిగే నష్టాలను గుర్తించి అవగాహన పెంచుకోవడం అత్యంత అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండడమే ఉత్తమ మార్గమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

## జంక్ ఫుడ్ రుచికి మోసం, ఆరోగ్యానికి ప్రమాదం





**డెస్క్,** పిల్లలు, యువతలో పెరుగుతున్న అలవాటు జంక్ ఫుడ్ వినియోగం నేటి కాలంలో వేగంగా పెరుగుతోందని ఆహార నిపుణులు చెబుతున్నారు. బర్గర్లు, పిజ్జాలు, ఫ్రైడ్ ఐటమ్స్, ప్యాకెట్ స్నాక్స్ వంటి ఆహారాలు పిల్లలు, యువతలో ఎక్కువగా ప్రాచుర్యం పొందుతున్నాయని పేర్కొంటున్నారు. సులభంగా లభించడం, ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్షణ రుచి కారణంగా ఈ ఆహారం ఎక్కువగా వినియోగిస్తున్నారని చెబుతున్నారు. పోషకాల లోపం, కొవ్వు అధికం జంక్ ఫుడ్‌లో అధిక కొవ్వు, ఉప్పు, చక్కెర ఉంటాయని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవసరమైన విటమిన్లు, ఖనిజాలు తక్కువగా ఉండటంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవని పేర్కొంటున్నారు. దీర్ఘకాలంలో ఊబకాయం, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలకు ఇది కారణమవుతుందని చెబుతున్నారు. మానసిక, శారీరక ప్రభావం జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అలసట, ఏకాగ్రత లోపం, జీర్ణక్రియ సమస్యలు తలెత్తవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. పిల్లల్లో శారీరక దృఢత్వం తగ్గడం, బరువు పెరగడం వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. తరచుగా ఇలాంటి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. సమతుల్య ఆహారమే ఉత్తమ మార్గ జంక్ ఫుడ్‌ను పూర్తిగా మానేయలేకపోయినా, పరిమితంగా మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇంట్లో తయారుచేసిన తాజా ఆహారం, పండ్లు, కూరగాయలు, పప్పులు వంటి సమతుల్య ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. పిల్లల్లో ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పెంపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే జంక్ ఫుడ్‌పై నియంత్రణ అత్యంత అవసరమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

## చింతపండు పులుపులో రుచి, వంటింటి అవిభాజ్య భాగం



**డెస్క్,** తెలుగు వంటకాలలో చింతపండు స్థానం చింతపండు తెలుగు వంటింట్లో అత్యంత ముఖ్యమైన పదార్థంగా గుర్తింపు పొందింది. పులుసులు, చారులు, పచ్చళ్లు, పులిహోర వంటి వంటకాలలో చింతపండు లేకుండా రుచి పూర్తి కాదని గృహిణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చింత చెట్లు విస్తృతంగా పెరుగుతుండగా, సీజన్ సమయంలో చింతకాయలను సేకరించి నిల్వ ఉంచే సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోందని పేర్కొంటున్నారు. పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు చింతపండులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు ఉండటంతో జీర్ణక్రియకు మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. భోజనంలో పులుపు కలపడం ద్వారా ఆహారం రుచిగా మారడంతో పాటు జీర్ణక్రియను ప్రోత్సహిస్తుందని పేర్కొంటున్నారు. శరీరానికి తేలికపాటి శుభ్రత కలిగించే గుణం కూడా చింతపండుకు ఉందని చెబుతున్నారు. వ్యవసాయ పరంగా ప్రాధాన్యం చింత చెట్లు తక్కువ సంరక్షణతోనే పెరుగుతాయని రైతులు చెబుతున్నారు. దీర్ఘకాలం నిల్వ ఉండే గుణం వల్ల చింతపండు రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతుందని పేర్కొంటున్నారు. మార్కెట్‌లో సీజన్ సమయంలో మంచి ధర లభిస్తుందని చెబుతున్నారు. పరిమిత వినియోగమే మేలు చింతపండు రుచికరమైనదే అయినప్పటికీ అధికంగా తీసుకుంటే కడుపు మంట, ఎసిడిటీ సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పరిమిత మోతాదులో వాడితే ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచిస్తున్నారు. పులుపు రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను అందించే చింతపండు తెలుగు వంటింట్లో ఎప్పటికీ తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఏటీఎం కార్డు ఉన్నవారికి రూ.10 లక్షల వరకు ఉచిత బీమా పూర్తి వివరాలు




**న్యూఢిల్లీ** మన దేశంలో చాలా మంది ఏటీఎం లేదా డెబిట్ కార్డును కేవలం నగదు తీసుకోవడానికి లేదా షాపింగ్ కోసం మాత్రమే ఉపయోగిస్తున్నారు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, అనేక బ్యాంకులు తమ డెబిట్ కార్డులతో ఉచిత బీమా సదుపాయాన్ని కూడా అందిస్తున్నాయి. ప్రత్యేకంగా వేరు బీమా పాలసీ తీసుకోకుండానే ఈ రక్షణ లభిస్తుంది. అయితే ఇది స్వయంచాలకంగా అమల్లోకి రాదు. కొన్ని ముఖ్యమైన నిబంధనలు పాటించినప్పుడే ఈ ప్రయోజనం వర్తిస్తుంది. భారతదేశంలోని ప్రముఖ బ్యాంకులు అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు తమ డెబిట్ కార్డుల ద్వారా వ్యక్తిగత ప్రమాద బీమా, విమాన ప్రమాద రక్షణ, కొనుగోలు రక్షణ, కార్డు మోసం రక్షణ వంటి ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఇది సాధారణంగా సమూహ బీమా రూపంలో ఉంటుంది. అందువల్ల ప్రతి కార్డుదారునికి వేరు పాలసీ సంఖ్య ఇవ్వబడదు. ఈ ఉచిత బీమా అమల్లో ఉండాలంటే డెబిట్ కార్డును నిరంతరం ఉపయోగించడం అత్యంత కీలకం. చాలా బ్యాంకులు గత 60 నుంచి 90 రోజుల్లో కనీసం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలు జరిపి ఉండాలని నిబంధనగా పెడుతున్నాయి. దుకాణాల్లో యంత్రాల ద్వారా లేదా ఆన్‌లైన్ చెల్లింపుల రూపంలో ఈ లావాదేవీలు జరగాలి. ఈ షరతు నెరవేర్చకపోతే బీమా రక్షణ అమల్లో ఉండదు. కవరేజ్ మొత్తం కార్డు రకాన్ని బట్టి మారుతుంది. సాధారణ కార్డులకు సుమారు రూ. 50 వేల నుంచి రూ. 1 లక్ష వరకు రక్షణ లభించవచ్చు. ప్లాటినం లేదా ప్రీమియం రకాలకు చెందిన కార్డులకు రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు బీమా సదుపాయం ఉండే అవకాశం ఉంది. రూపే కార్డులకు సాధారణంగా రూ. 2 లక్షల వరకు ప్రమాద బీమా రక్షణ లభిస్తుంది. క్లెయిమ్ ప్రక్రియకు కూడా నిర్దిష్ట విధానం ఉంటుంది. ఇది సమూహ బీమా కావడంతో, ప్రమాదం సంభవించిన తర్వాత నామినీ సంబంధిత బ్యాంకును నిర్ణీత గడువులో సంప్రదించాలి. దరఖాస్తు పత్రం, మరణ ధృవీకరణ పత్రం, గుర్తింపు పత్రాలు, అవసరమైతే పోలీసు ఫిర్యాదు ప్రతులు లేదా పోస్టుమార్టం నివేదిక వంటి పత్రాలు సమర్పించాలి. అందువల్ల మీ డెబిట్ కార్డుకు బీమా వర్తిస్తుందా? దాని నిబంధనలు ఏమిటి? కవరేజ్ ఎంత వరకు ఉంటుంది? వంటి వివరాలను ముందుగానే మీ బ్యాంకుతో తెలుసుకోవడం చాలా ముఖ్యం. చిన్నచిన్న చెల్లింపులను కూడా కార్డు ద్వారా చేస్తూ ఉండటం ద్వారా ఈ రక్షణను కొనసాగించుకోవచ్చు.

## వేసవి ముందే జాగ్రత్త! ఏసీ మోసాల గురించి తెలుసా?



**హైదరాబాద్** వేసవి కాలం దగ్గరపడుతున్న వేళ ఇళ్లలోని ఎయిర్ కండిషనర్లు మళ్లీ పనిచేయడం ప్రారంభమవుతుంది. నెలల తరబడి ఉపయోగించని ఏసీని ఒక్కసారిగా ఆన్ చేయడం కంటే ముందుగా సర్వీస్ చేయించుకోవడం మంచిది. అయితే ఇక్కడే చాలామంది ఒక పెద్ద తప్పు చేస్తుంటారు. స్వయంగా తనిఖీ చేయకుండా పూర్తిగా సాంకేతిక నిపుణులపై ఆధారపడటం వల్ల కొన్ని సందర్భాల్లో మోసాలకు గురయ్యే ప్రమాదం ఉంది. వేసవి మొత్తం ఏసీ సజావుగా పనిచేయాలంటే సర్వీస్ సమయంలో కొన్ని ముఖ్య విషయాలను గమనించడం అవసరం. ముందుగా శుభ్రపరిచే ప్రక్రియపై శ్రద్ధ పెట్టాలి. విండో ఏసీ అయినా, విడిపోయిన యంత్ర భాగాలతో ఉండే ఏసీ అయినా పూర్తిగా శుభ్రపరచాలి. గాలి వడపోత పట్టీ, లోపలి కూలింగ్ కాయిల్స్ పై పేరుకున్న దుమ్ము, ధూళి పూర్తిగా తొలగించాలి. కాయిల్స్ పై మురికి ఉండితే చల్లదనం గణనీయంగా తగ్గిపోతుంది. పైపైగా శుభ్రం చేసి వదిలేస్తే తర్వాత మళ్లీ సర్వీస్ అవసరం పడుతుంది. అందుకే శుభ్రపరిచే పని పూర్తిగా జరిగిందా లేదా అన్నది పరిశీలించాలి. సర్వీస్ సమయంలో సరైన పరీక్షలు చేయకుండా గ్యాస్ నింపమని సూచించే ఘటనలు కూడా ఉన్నాయి. వెంటనే అంగీకరించకుండా ముందుగా గ్యాస్ ఒత్తిడిని కొలవాలని అడగాలి. నిజంగా గ్యాస్ తగ్గిపోయి ఉంటే ముందుగా లీక్ ఉన్నదా లేదో గుర్తించి దాన్ని సరిచేయాలి. లీక్ సరిచేయకుండా గ్యాస్ నింపడం వల్ల సమస్య మళ్లీ వస్తుంది. దీని వల్ల వినియోగదారుడికి అదనపు ఖర్చు అవుతుంది. మరమ్మతుల పేరుతో అవసరం లేని పనులు చూపించి డబ్బు వసూలు చేసే ఘటనలు కూడా ఉంటాయి. డ్రైనేజీ వ్యవస్థను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. డ్రెయిన్ పైపు మూసుకుపోతే నీరు కారడం లేదా గది గోడలు తడవడం వంటి సమస్యలు వస్తాయి. సర్వీస్ తర్వాత కొద్దిసేపు మాత్రమే కాకుండా కొంతసేపు ఏసీ నడిపి నీరు సరిగా బయటకు వెళ్తుందో లేదో చూడాలి. బయట ఉండే యూనిట్ పరిస్థితి కూడా అంతే ముఖ్యమైనది. కండెన్సర్ రెక్కలపై దుమ్ము పేరుకుపోతే ఉష్ణ మార్పిడి సరిగా జరగదు. ఫలితంగా చల్లదనం తగ్గుతుంది. బయట యూనిట్‌ను సరైన నీటి పీడనంతో పూర్తిగా శుభ్రం చేశారా లేదా అనేది నిర్ధారించుకోవాలి. లోపలి భాగం శుభ్రంగా ఉన్నా బయట భాగం మురికిగా ఉంటే పూర్తి ప్రయోజనం ఉండదు. సర్వీస్ పూర్తయిన తర్వాత కేవలం చల్లదనం చూసి సరిపెట్టకుండా కంప్రెసర్ శబ్దాన్ని కూడా గమనించాలి. ఏవైనా అసాధారణ శబ్దాలు వినిపిస్తే వెంటనే ప్రశ్నించాలి. అలాగే ఏసీ సరైన మొత్తంలో విద్యుత్ వినియోగిస్తున్నదా లేదా ఆంపియర్ కొలిచే పరికరంతో పరీక్షించుకోవడం మంచిది. ఈ జాగ్రత్తలు తీసుకుంటే వేసవి కాలంలో ఏసీ సమస్యలు లేకుండా పనిచేస్తుంది. జాగ్రత్తగా ఉండటం ద్వారా మోసాల నుంచి తప్పించుకోవచ్చు.

## 7 రోజుల్లో రూ.1500 కోట్ల లాభం..




**ముంబయి** పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ షేర్లు మార్కెట్‌లో జైత్రయాత్ర కొనసాగిస్తున్నాయి. యోగా గురువు రామ్‌దేవ్ బాబా నేతృత్వంలోని ఈ సంస్థ 2026 ఆర్థిక సంవత్సరానికి చెందిన మూడవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన తర్వాత షేర్ ధరలు వేగంగా పెరుగుతున్నాయి. కేవలం ఏడు వ్యాపార దినాల్లోనే సంస్థ మార్కెట్ విలువ దాదాపు రూ. 1,500 కోట్ల మేర పెరగడం పెట్టుబడిదారులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఫిబ్రవరి 11న త్రైమాసిక ఫలితాలు వెలువడిన సమయంలో రూ. 522 వద్ద ముగిసిన షేర్ ధర, ఫిబ్రవరి 20 నాటికి రూ. 535.55కు చేరుకుంది. వారంలోనే 2.59 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. సంస్థ మార్కెట్ విలువ రూ. 56,789 కోట్ల నుంచి రూ. 58,263 కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారులకు దాదాపు రూ. 1,474 కోట్ల నికర లాభం లభించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ. 370.88 కోట్లుగా ఉన్న నికర లాభం, ఈసారి 60 శాతం పెరిగి రూ. 593.44 కోట్లకు చేరింది. ఆదాయం కూడా రూ. 9,020 కోట్ల నుంచి రూ. 10,541.12 కోట్లకు పెరగడం సంస్థ పనితీరును ప్రతిబింబిస్తోంది. వంటనూనెల విభాగంలో అగ్రగామిగా కొనసాగుతున్న ఈ సంస్థ, ఇతర వినియోగ వస్తువుల విభాగంలోనూ వేగంగా విస్తరిస్తుండడం ఈ ఫలితాలకు ప్రధాన కారణంగా మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. పండుగ సీజన్‌లో బ్రాండెడ్ నూనెల విక్రయాలు 9 శాతం పెరిగాయి. బిస్కెట్లు, నెయ్యి, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల అమ్మకాలు 39 శాతం వృద్ధిని నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పామాయిల్, సోయాబీన్ నూనె దిగుమతి ధరలు తగ్గడం సంస్థ లాభ మార్జిన్ పెరగడానికి తోడ్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో పతంజలి ఫుడ్స్ షేర్లపై పెట్టుబడిదారుల ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్ అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు వాయిదా



**న్యూఢిల్లీ** భారత్ మరియు అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి చట్టబద్ధ తుది రూపు ఇవ్వడానికి జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. సోమవారం నుంచి వాషింగ్టన్ నగరంలో మూడు రోజుల పాటు ఇరు దేశాల ప్రతినిధులు సమావేశం కావాల్సి ఉండగా, తాజా పరిణామాల కారణంగా ఈ సమావేశాలను మరో తేదీకి మార్చినట్లు జాతీయ మాధ్యమాలు వెల్లడించాయి. ప్రపంచ దేశాలపై అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల అంశంపై ఇటీవల అమెరికా అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ప్రభావంతో వాణిజ్య చర్చల సమయాన్ని మార్చాల్సి వచ్చినట్లు సమాచారం. ఇరు దేశాలకు అనుకూలమైన తేదీల్లో చర్చలను మళ్లీ నిర్వహించనున్నట్లు విదేశాంగ వర్గాలు పేర్కొన్నాయి. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక దేశాలపై భారీ సుంకాలు విధించిన విషయం తెలిసిందే. భారత్‌పై కూడా 50 శాతం సుంకాలు అమలులోకి వచ్చాయి. అనంతరం మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరిన తర్వాత అవి 18 శాతానికి తగ్గాయి. అమెరికా అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువడిన తర్వాత ఆ సుంకాలు 10 శాతానికి చేరినట్లు సమాచారం. అయితే ఆ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్, కొద్ది గంటల వ్యవధిలోనే ప్రపంచ దేశాలపై సుంకాలను 15 శాతానికి పెంచినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందానికి తుది రూపు దాల్చే ప్రక్రియ కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉందని ఆర్థిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## మా ఇంటి బంగారం విడుదల తేదీ ఖరారు




**హైదరాబాద్** స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదల తేదీ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని మే 15న వేసవి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. సుదీర్ఘ విరామం తర్వాత సమంత తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో ఆమె మధ్యతరగతి గృహిణి పాత్రలో కనిపించడమే కాకుండా, ఆకట్టుకునే యాక్షన్ సన్నివేశాల్లోనూ నటిస్తున్నట్లు సమాచారం. గతంలో 'ఓ బేబీ'తో విజయం సాధించిన నందిని రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత తన స్వంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కథను రాజ్ నిడిమోరు అందించగా, సంగీతాన్ని సంతోష్ నారాయణన్ సమకూరుస్తున్నారు. గుల్షన్ దేవయ్య, దిగంత్, గౌతమి, శ్రీముఖి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సమంత తన సామాజిక మాధ్యమ వేదికలో కొత్త పోస్టర్‌ను పంచుకుంటూ "యాక్షన్‌తో నిండిన గోల్డెన్ హంట్ ఈ వేసవిలో థియేటర్లలో కలుద్దాం" అని పేర్కొనడంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. వేసవి సెలవులను లక్ష్యంగా చేసుకుని వస్తున్న ఈ చిత్రం సమంత కెరీర్‌లో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## స్పిన్ వ్యూహానికి శ్రీలంక చిత్తు సూపర్ 8లో ఇంగ్లండ్ బోణీ..!




**పల్లెకెలె** స్వదేశంలో స్పిన్ అస్త్రంతో ప్రత్యర్థులను దెబ్బతీయాలనుకున్న శ్రీలంకకు ఇంగ్లండ్ భారీ షాక్ ఇచ్చింది. పల్లెకెలె స్టేడియంలో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు కట్టుదిట్టమైన ప్రదర్శనతో ఆతిథ్య జట్టును కట్టడి చేశారు. ముఖ్యంగా విల్ జాక్స్ మూడు వికెట్లతో లంక బ్యాటింగ్‌ను తిప్పికొట్టగా, ఆదిల్ రషీద్ కీలక సమయంలో రెండు వికెట్లు తీసి మ్యాచ్‌పై పట్టు బిగించాడు. 51 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన ఇంగ్లండ్ గ్రూప్ బీలో విజయ ఖాతా తెరిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు శ్రీలంక స్పిన్నర్లను ఎదుర్కొంటూ పోరాడి గౌరవప్రదమైన స్కోరు సాధించింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఒత్తిడిలోనూ అద్భుత అర్ధశతకంతో జట్టును నిలబెట్టాడు. దునిత్ వెల్లలాగే, మహీష్ తీక్షణలు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ఇంగ్లండ్ టాప్ ఆర్డర్‌ను కుదిపేశారు. అయినప్పటికీ చివర్లో విల్ జాక్స్, జేమీ ఓవర్టన్ వేగంగా పరుగులు సాధించడంతో నిర్ణీత ఓవర్లలో ఇంగ్లండ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆరంభం నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. ప్రమాదకర ఓపెనర్ పథుమ్ నిశాంకను జోఫ్రా ఆర్చర్ త్వరగా ఔట్ చేయడంతో లంక ఒత్తిడిలో పడింది. వెంటనే విల్ జాక్స్ తన స్పిన్ మాయాజాలంతో కుశాల్ మెండిస్, పవన్ రత్ననాయకే, దునిత్ వెల్లలాగేలను వెనక్కి పంపాడు. పవర్ ప్లే ముగిసే సరికి శ్రీలంక 34 పరుగులకే ఐదు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. సగం జట్టు వెనుదిరిగిన సమయంలో కెప్టెన్ దసున్ శనక పోరాడే ప్రయత్నం చేశాడు. కమిందు మెండిస్‌తో కలిసి భాగస్వామ్యం నెలకొల్పాలని చూశాడు. అయితే కీలక సమయంలో లియామ్ డాసన్, ఆదిల్ రషీద్ వికెట్లు తీసి లంక ఆశలు చెదరగొట్టారు. అవసరమైన పరుగుల రేటు పెరుగుతుండగా భారీ షాట్లు ఆడే క్రమంలో వికెట్లు కోల్పోయిన శ్రీలంక చివరకు 99 పరుగులకే ఆలౌటైంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఇంగ్లండ్ శ్రీలంకపై పూర్తి ఆధిపత్యం చాటింది. స్వదేశంలోనే పరాజయం పాలైన శ్రీలంకకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారగా, సూపర్ 8లో ఇంగ్లండ్ బలమైన ఆరంభం చేసింది.

## తాప్సీ పన్ను సంచలన వ్యాఖ్యలు



**ముంబై** బాలీవుడ్, టాలీవుడ్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి తాప్సీ పన్ను తాజాగా దక్షిణాది చిత్ర పరిశ్రమపై చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తన సినీ ప్రస్థాన ప్రారంభ దశలో ఎదుర్కొన్న కొన్ని చేదు అనుభవాలను ఆమె ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ముఖ్యంగా కొన్ని పాటల చిత్రీకరణ సమయంలో వేషధారణకు సంబంధించిన సూచనలు అందరి ముందూ ఇవ్వడం తనకు ఎంతో అసౌకర్యంగా అనిపించేదని వెల్లడించారు. పాటల చిత్రీకరణలో శరీర భాగాలపై అధికంగా దృష్టి పెట్టడం ఎందుకు అవసరమో అర్థం కాకపోయేదని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులు ఇతర చిత్ర పరిశ్రమల్లో కూడా ఉన్నప్పటికీ, దక్షిణాదిలో తాను ఎక్కువగా అనుభవించానని చెప్పడం మరింత చర్చకు దారితీసింది. ఒక యువ నటి గా అందరి ముందూ వ్యక్తిగతంగా అనిపించే విషయాలు చెప్పడం చాలా ఇబ్బందిగా ఉండేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై పరిశ్రమలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె నిజాయితీని అభినందిస్తుండగా, మరికొందరు ఈ వ్యాఖ్యలను వివాదాస్పదంగా చూస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం తాప్సీ పన్ను ప్రధాన పాత్రలో నటించిన 'అస్సీ' చిత్రం ఫిబ్రవరి 20న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. విభిన్న కథలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్న ఆమె, తన అనుభవాలను బహిరంగంగా పంచుకోవడం ద్వారా చిత్ర పరిశ్రమలో మహిళల పని పరిస్థితులపై మరోసారి చర్చకు వేదిక కల్పించారు.

## బాబర్ ఆజం ఓపెనర్‌గా సరిపోడు మైక్ హెసన్ వ్యాఖ్యలు




**లాహోర్** టీ20 ప్రపంచకప్ సందర్భంగా పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం బ్యాటింగ్ క్రమంపై పెద్ద చర్చ నడుస్తోంది. సాధారణంగా ఆరంభ బ్యాటర్‌గా బరిలోకి దిగే బాబర్‌ను ఈసారి నాలుగో స్థానంలో ఆడించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాన కోచ్ మైక్ హెసన్ అసలు కారణాలను వెల్లడించారు. ప్రపంచకప్ పోటీల్లో ఆరంభ ఓవర్లలో బాబర్ పరుగుల వేగం వంద కంటే తక్కువగా ఉందని హెసన్ తెలిపారు. ఆధునిక టీ20 తరహాలో తొలి ఆరు ఓవర్లలో వేగంగా పరుగులు చేయడం అత్యంత ముఖ్యమని, ఆ దశలో దూకుడుగా ఆడే ఆటగాళ్లు అవసరమని చెప్పారు. జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని బాబర్‌ను మధ్య వరుసలోకి మార్చినట్లు వివరించారు. ఆసియా కప్ తర్వాత బాబర్‌కు ప్రత్యేక పాత్ర కేటాయించామని, ఇన్నింగ్స్ కష్టాల్లో ఉన్నప్పుడు జట్టును నిలబెట్టగల సామర్థ్యం అతనికి ఉందని హెసన్ పేర్కొన్నారు. అయితే మధ్య దశలో వేగంగా పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో ఇతర దూకుడు ఆటగాళ్లు జట్టులో ఉన్నారని తెలిపారు. ఈ నిర్ణయం బాబర్‌పై బలవంతంగా తీసుకోలేదని, జట్టు మేలు కోసం అతడూ అంగీకరించాడని హెసన్ వెల్లడించారు. కొన్ని సందర్భాల్లో ఇతర ఆటగాళ్లు వేగంగా ఆడగలరని బాబర్ స్వయంగా అర్థం చేసుకున్నాడని చెప్పారు. ప్రస్తుతం పాకిస్థాన్ జట్టు సూపర్ 8 దశకు సిద్ధమవుతోంది. ఈ దశలో ఇదే బ్యాటింగ్ క్రమాన్ని కొనసాగిస్తారా, లేక బాబర్‌ను మళ్లీ ఆరంభ బ్యాటర్‌గా పంపిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. అభిమానులు మాత్రం తమ స్టార్ ఆటగాడిని మళ్లీ మొదటి స్థానంలో చూడాలని కోరుకుంటున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com